# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 28 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు 08 వెల : 6/-




అలుగుబెల్లి నర్సిరెడ్డి



అబ్బర్ల పూల రవీందర్



సర్వోత్తమ్ రెడ్డి

## నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ

# ఎన్నికల్లో బీసీదా..? ఓసీదా విజయం.?

- ప్రశాంతంగా ముగిసిన ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు..
- అభ్యర్థులందరూ ఒకే నినాదంతో ముమ్మరంగా ప్రచారం
- పగటిపూట ప్రచారం రాత్రిపూట భేరసారాలు
- వివేకవంతులైన ఉపాధ్యాయుల ఓటు మద్యం తోపాటు రూ.2వేల నుండి రూ.5వేలు చెల్లింపులన్ని ఆన్ లైన్ పేమెంట్ లే కవర్ల పంపిణీ?
- మొదటి ప్రాధాన్యత ఓటు.. రెండవ ప్రాధాన్యత ఓటు వేయటంలో తికమక పడిన మేధావులు
- గెలుపు పై ధీమా యూటిఎఫ్ అభ్యర్థి ఆలుగుపల్లి నర్సిరెడ్డి, బీసీ నినాదంతో గెలుపే నాది అంటున్న పూల రవీందర్
- బిజెపి చారిస్మాతో నాదే గెలుపు నాదే అంటున్న సర్వోత్తమ రెడ్డిలు?

6లో..

## తెలంగాణ రైజింగ్‌ను

# ఎవరూ ఆపలేరు..

### ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీయే మా సర్కార్ లక్ష్యం

**ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదాలను పరిష్కరించండి**

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. తమ పోటీ భారతదేశంలోని మెట్రో నగరాలతో కాదనీ, ప్రపంచంతోనే పోటీ అని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీగా మారుస్తానని సీఎం ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోపునే దేశ, విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయనీ, ఉద్యోగాల కల్పనలో నెంబర్‌వన్‌గా నిలిచినట్లు ప్రకటించారు. తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని గతంలో తాను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొంత మంది సందేహాలు వ్యక్తం చేశారని గుర్తుచేశారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని వారే నమ్ముతున్నారని తెలిపారు. తెలంగాణ ఎదుగుదలను ఎవరూ ఆపలేరన్నారు. తమ పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైతో కాదని తానంటే కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారని చెప్పారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశామని గుర్తుచేశారు. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నట్టు వెల్లడించారు. ఇవి చేశాక హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ఎదుగుతోందని ప్రపంచమే అంగీకరిస్తోందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన అమెజాన్ ప్రారంభం, ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సు నిర్వహణ, గ్లోబల్ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్ రాక రాష్ట్రానికే కాక దేశానికే గర్వకారణంగా నిలిచాయని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. హెచ్ సీఎల్ 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో పని చేస్తోందనీ, డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తోందని చెప్పారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా ఎదిగిందని గుర్తుచేశారు. ప్రతి రోజు బహుళ జాతి కంపెనీలతో కొత్త అవగాహనా ఒప్పందాలు,

## నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

- 76.78% పట్టబద్రుల నియోజకవర్గం, 92.46% టీచర్ కౌన్సిల్ నియోజకవర్గం ఓటింగ్ నమోదు
- ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

3లో..



## లయన్ రీజియన్ మీట్ లో తొర్రూరు టీచర్స్ క్లబ్‌కి అవార్డుల పంట




5లో..

# సహాయక బృందాల సమన్వయంలో సర్కార్ విఫలం

- టిబిఎం కటింగ్ అనుమతికి నాలుగు రోజులా?
- ఆదరాబాదరా నిర్ణయాలతో ప్రాణాలకు ముప్పు.. ప్రాజెక్టు బలి
- ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద మీడియాతో బిఆర్ఎస్ అగ్రనేత హరీశ్
- అంతకుముందు టన్నెల్‌లోకి అనుమతించకపోవడంతో రహదారిపైనే ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బిసి ఇన్ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంలో చి క్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటికి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు ధ్వజమెత్తారు. గురువారం ఆయన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎ మ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో కలిసి టన్నెల్‌ను సందర్శించా రు. హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు చేరుకున్న మాజీ మంత్రికి పార్టీ జిల్లా అధ్యక్షు డు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, హాజీపూర్ వద్ద స్వాగతం పలికారు. అక్కడి నుండి భారీ కాన్వాయ్ నడుమ పార్టీ శ్రేణులతో కలిసి దోమలపెంటకు చేరుకున్నారు. ఎస్ఎల్‌బిసి ఇన్ టన్నెల్ వద్దకు వెళ్లేందుకు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలతో కలిసి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదు. పది మంది ముఖ్య నేతలతో కలిసి వెళ్తామని చెప్పిన వినకపోవడంతో జెపి క్యాంపు కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేయడంతో లోపలికి వెళ్లేందుకు అనుమతించారు. తిరిగి వచ్చిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. మేము బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యాన్ని చెప్పడంతో పాటు సహాయక చర్యలు ఎలా ఉన్నాయి, రిలీఫ్ స్టెప్స్ ఏమేమి తీసుకుంటున్నారో

## మేము ప్రజాస్వామ్యబద్ధంగా

# ముందుకెళ్తున్నాం..

- పదేండ్ల కాలంలో ఏ అనుమతులు తీసుకొని పనులు చేశారు?
- పవర్ హౌజ్ సందర్శనకు వెళితే రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదా..?: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై ఆశలు వదులుకుంటున్న అధికారులు
- బోరింగ్ మిషన్ కటింగ్ ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను రెండ్రోజుల్లో బయటకు తీసుకొస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, జగదీశ్ రెడ్డి ప్రాజెక్టు వద్దకు వచ్చి మాట్లాడిన తీరు పట్ల ఆక్షేపించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సొరంగం పనులు చేశామంటున్న బీఆర్ఎస్ నేతలు ఎవరి దగ్గర అనుమతులు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. పదేండ్లపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించినందు వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలో మళ్లీ సొరంగం పనులు పున్నప్రారంభిస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా 30 టీఎంసీల నీటిని పంపింగ్ చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో జేబులు నింపుకున్న హరీశ్‌రావుకు కాంగ్రెస్‌ను విమర్శించడానికి సిగ్గుండాలన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందని, బీఆర్ఎస్ మానస పుత్రిక అని చెప్పుకుంటున్న పాలమూరు-రంగారెడ్డి ద్వారా ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ఎడమ గట్టు విద్యుత్ ప్లాంట్‌లో మంటలు

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్


బోధన్ డివిజన్ పరిధిలో ఉపాధ్యాయుల, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. డివిజన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00గంట వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలలో 701మందికి గాను 660మంది, 94.15 శాతం ఉపాధ్యాయ ఓటర్లు, పట్టభద్రుల అభ్యర్థి ఎన్నికలలో పట్టభద్రులు 5037 మందికి గాను 4016మంది 81.51శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలకు బిజెపి శ్రేణులు సిద్ధం అవ్వండి

### ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు స్థానాల్లో ఘనవిజయం సాధించనుందని, దానికి సంబంధించి ఏర్పాటు చేసే విజయోత్సవ ర్యాలీలకు బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల సందర్బంగా నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో ఓటింగ్ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్య నారాయణ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చేఉపాధ్యాయులకు, గ్రాడ్యుటర్లకు ఎమ్మెల్యే పోలింగ్ స్లిప్స్ అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మేధావులు, ఉద్యోగులు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్ప బోతున్నారన్నారు. ఓటింగ్ సరళి, పోలింగ్ శాతాన్ని చూస్తే ఓటర్లు బిజెపి బలపరిచిన అభ్యర్థులకే జై కొట్టినట్లు సాంకేతలు వస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు, మోసపూరిత హామీలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు చేసిన మోసానికి మేధావి వర్గం తగిన బుద్ధి చెప్పిందని నమ్ముతున్నాం అన్నారు. నిరుద్యోగుల పక్షాన, ఉపాధ్యాయుల పక్షాన మండలిలో ప్రశ్నించే గొంతుకలు బిజెపి అని తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్నారని ధీమా వ్యక్తం చేసారు. మార్చ్ 3వ తేదీన జరగబోయే లెక్కింపులో బిజెపి 2 ఎమ్మెల్సి స్థానాలలో ఘన విజయం సాధించా బోతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. బిజెపి శ్రేణులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు

## సీనియర్ న్యాయవాది ఎల్లయ్య మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బోధన్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కంటే యెల్లయ్య మృతి చాలా బాధాకరమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన సంతాప సమావేశంలో ఆయన మాట్లాడారు. బోధన్ ప్రాంత రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పూర్వ కార్యకర్తగా, బోధన్ శిశు మందిర్ పాఠశాల ప్రబంద్ కారునిగా ఎనలేని సేవలు అందించి సమాజోద్ధరణకు కృషి చేశారని తెలిపారు. జ్యూడిషియల్ ఉద్యోగిగా న్యాయవాదులు న్యాయ సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉండేవారని పేర్కొన్నారు. అనంతర కాలంలో న్యాయవాదిగా న్యాయసేవలు అందించారని కొనియాడారు. యెల్లయ్య జీవితపయనం హిందు సాంప్రదాయాలతో ముడిపడి కొనసాగిందని జగన్ తెలిపారు. సంతాప సూచకంగా న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం వహించారు. తదనంతరం న్యాయస్థానాల విధులకు దూరంగా ఉండాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, బార్ ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి పట్ట భద్రుల నియోజక వర్గ ఎన్నికల్లో నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెం 122లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఓటు వేశారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఓటు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఘనంగా స్వామి వారి రథోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం నుండి స్వామి వారి రథోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ అర్చకులు గణేష్ మహారాజ్, మహేష్ మహారాజ్ ల వేద మంత్రోచ్చారాణాల నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. స్వామివారిని ప్రత్యేక రథంలో మేల తాళాలతో, మహిళలు కోలాటాలతో నృత్యాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్,పట్టణ సిఐ వెంకటనారాయణ ,ఆలయ కమిటీ అధ్యక్షులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈవో రాములు, పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ప్రశాంతంగా కొనసాగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి ప్రశాంతంగా కొనసాగింది. ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ ఉదయం 8గంటలల నుండి పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం పోలింగ్ సరళి మందకోడిగా కొనసాగగా మధ్యాహ్నం 2గంటల వరకు 60శాతం గ్రాడ్యుయేట్ లు తమ ఓటును సద్వినియోగం చేస్తున్నట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. సాయంత్రం 4గంటల వరకు 88శాతంనమోదుకాగా 501మంది గ్రాడ్యుయేట్లులు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 50 ఓట్లకు గాను 44 మంది ఉపాధ్యాయులు ఓటుహక్కును వినియోగించుకోగా 88 శాతం ఓటింగ్ నమోదైనట్లు తహసీల్దార్ దన్వాల్ తెలిపారు.

## చింతకాని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన గల్లా



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం,నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ చింతకాని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు మరియు మధిర ఎమ్మెల్సీ ఇన్చార్జి సుధీర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణానికి చెందిన మహిళ కాలిన గాయాలతో చికిత్స పొందుతూ హైదరాబాద్ నగరంలోని ఆసుపత్రిలో మృతి చెందినట్లు బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జమేదార్ రజిత గత 15 సం.ల క్రితం బోధన్ పట్టణంలోని ద్యాకం గల్లీకి చెందిన సాయిలు తో వివాహం జరిగినది. వారికి ఇద్దరు ఆడపిల్లలు సాహితి (14), శ్రీనిది (12) ఉన్నారు. భర్త సాయిలు, అత్తలు లక్ష్మి, గంగామణి, బావ నగేశ్, మరిది రాజు లు రజితను అదనపు కట్నం కోసం వేదింపులకు గురిచేయగా, ఇట్టి విషయమై రజిత తండ్రి పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి సముదాయించారు. కానీ వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. మళ్ళీ అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేదించగా ఈ నెల 24న రాత్రి 9:30 సమయంలో ఇంట్లో పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకోవడంతో గాయాలైన రజితను గమనించిన భర్త, కాలనీ వాసులు చికిత్స కొరకు బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ 27న ఉదయం సమయంలో మరణించడం జరిగింది. తండ్రి మీసాల సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త, అత్తింటి వారిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు.

## నేడు ఇంటర్ పరీక్షలపై సిఎస్, డిఓల సమావేశం

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



2024 – 25 విద్యా సంవత్సరం ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్ లు,డిపార్ట్మెంటల్ అధికారుల సన్నాహక సమావేశం శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (ఖిల్లా)జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపర్ఇంటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్ ల విధులు కేటాయించ బడిన అధ్యాపకులు సమావేశానికి అందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు.

## నూతన గృహ సందర్శనలో డిప్యూటీ సీఎం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన చావా అరుణ్ కుమార్ నిర్మించిన నూతన గృహమును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క సందర్శించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంత రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగర్జున ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఆలస్యం బసవయ్య,బొర్రా ప్రసాదు,కాంద్ర పిచ్చయ్య,గ్రామ పెద్దలు ఓలేటి రమేష్, ముత్తినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం శంకర్, అంబటి రాజేష్, బి శ్రీనివాసరావు ,బోడి పొడి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాణాకలాన్‌లో శివరాత్రి ఉత్సవాల కుస్తీ పోటీలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో గల శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివరాత్రి మరుసటి రోజు గురువారం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని వడ్డేపల్లి, వీరభద్ర గుడి, ఆదేశ్ లింగ ఆశ్రమ,లక్ష్మీ నరసింహస్వామి,జాన్కంపేట్ స్వయంభూ శివాలయంలో భక్తుల సౌకర్యం మేరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎడపల్లి అదేశ్ లింగం, రాణాకలాన్ శివాలయంల వద్ద జాతర ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామాలకి చెందిన భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యం మేరకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే రాణాకలాన్ గ్రామ శివారులో గల శివాలయంలో గురువారంతో ఉత్సవాలు ముగిశాయి. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి మల్లయోధులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి తరలివచ్చారు. కుస్తీ పోటీలో విజేతగా నిలిచిన మల్లయోధులకి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగదును అందజేశారు. ఈ మేరకు శివాలయం వద్ద జాతర కొనసాగింది. ఆలయం వద్ద దుకాణ సముదాయాలు వెలిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ కమిటీ గ్రామ అధ్యక్షుడు ఆకుల సురేష్ ప్రధాన కార్యదర్శి గెంటే శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ ఎక్స్ ఎంపీటీసీ బిల్లా అనిల్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, బంజర శ్రీనివాస్,ఎక్స్ బంజర శ్రీనివాస్,సంబపా,రాజేందర్,బంజ శ్రీనివాస్ రాంబాబు,సుర కిరణ్, గంగారం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-02-2025


# నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

**76.78% పట్టబద్రుల నియోజకవర్గం, 92.46% టీచర్ కౌన్సిల్ నియోజకవర్గం ఓటింగ్ నమోదు**

**ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి**

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో పట్టబద్రుల నియోజకవర్గంలో 76.78% నమోదు కాగా, టీచర్ కౌన్సిల్ నియోజకవర్గంలో 92.46% ఓటింగ్ నమోదు అయింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లా వ్యాప్తంగా 81 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు ఓటింగ్ ప్రక్రియ



ప్రారంభం అయ్యింది. మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం వేగం పుంజుకుంది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నెం 122 లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను, పోలింగ్ నిర్వహణ తీరును పరిశీలించారు.





మాక్లూర్ మండలం మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన కలెక్టర్, ఓటింగ్ కొనసాగుతున్న తీరును గమనించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో నెలకొని ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ బ్యాలెట్ బాక్సులను ప్రత్యేక వాహనాలలో కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు తరలించేలా కలెక్టర్ పర్యవేక్షణ జరిపారు.

## పోలీస్ మహిళా కబడ్డీ జట్టులో గోదావరి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర పోలీస్ మహిళా కబడ్డీ జట్టులో నిజామాబాద్ జిల్లాకు చెందిన గోదావరికి చోటు లభించింది. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామానికి చెందిన గోదావరి రాష్ట్ర పోలీసు కబడ్డి ఉమెన్స్ జట్టుకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డి కోచ్ మీసాల ప్రశాంత్ తెలిపారు. ఈ పోటీలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో మార్చి 2 నుంచి 6 వరకు జరగనున్నయన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గోదావరి జాతీయ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారిణి ఎంపికవడంపై కబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య, కార్యదర్శి గంగాధర్, కార్యవర్గ సభ్యులు, జిల్లా సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్**







టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ విద్యార్థులు తార్కిక ఆలోచన పెంపొందించుకోవడం ద్వారా పరిశోధన చేయుటకు ప్రేరణ కలుగుతుందని కేంద్రీయ విద్యాలయం మహబూబాబాద్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవపు ముందస్తు వేడుకలలో భాగముగా గురువారం సైన్స్ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించినారు. ఈ సందర్భంగా సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలను అర్పించినారు. తదనంతరము సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకుగాను ప్రతి సంవత్సరము భారతదేశంలో ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన చేయడం,తమ సమయాన్ని ప్రయోగశాలలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థులకు కల్పించినప్పుడే యువ శాస్త్రవేత్తలు తయారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుడు ఇమాముద్దిన్,భాస్కర్, రితేష్ తపస్వి, మీర్జా మోసిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

## సివిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని సివిల్ విభాగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏరియా సివిల్ కార్యాలయంలో సివిల్ ఎస్ఈ రాము నకు యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, సివిల్ విభాగంలో పర్మినెంట్ కార్మికుల సంఖ్యను పెంచాలని, ఎండాకాలంలో ఓసిపి లలో ఇచ్చినట్లుగా సివిల్ అవుట్ డోర్లో పనిచేస్తున్న కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిల్టర్ బెడ్ లలో పంపు డ్రైవర్లకు టార్చ్ లైట్ లు ఇవ్వాలని, వాల్ ఛాంబర్ లో ఇసుక నింపి, స్పిండిల్ ఎత్తు పెంచాలన్నారు. అదేవిధంగా చాలా రోజులుగా పనిచేయని మినరల్ ప్లాంట్లను రిపేర్ చేయించి, అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సివిల్ పిట్ కార్యదర్శి ఆగిడి రాజ్ కుమార్, నాయకులు పంజా ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో డ్రైవర్ ఉద్యోగాలు...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఆర్టీసీ లో డ్రైవర్ ఉద్యోగాలు టీ.జీ.ఎస్.ఆర్టిసి బోధన్..నిజామాబాద్.1 డిపోలలో పని చేయుటకు డ్రైవర్లు కావలెను.హెవీ లైసెన్స్ ఉండి బ్యాడ్జి నెంబరు ఉండి18 నెలల అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను 15 రోజుల ట్రైనింగ్ ఇచ్చి డ్యూటీ ఇవ్వబడును. ట్రైనింగ్ లో రోజు 200/-రూ=లు ఇవ్వబడును.జీతంనెలకు24000/బి రూ= లురోజు 100రూ=బత్త ఇవ్వబడును. ఔట్సో ర్సింగ్వి ధానంలో తీసుకున్న బడును. మరిన్ని వివరములకు బోధన్.9666610817,960 34 34022 నిజామాబాద్ 1డిపో 9603736900,టీ చక్రధర్ మ్యాన్ పవర్ ఏజెన్సీ వారు కోరారు.

# 47 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాలలో 1978 వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని ,విద్యార్థులు 47 సంవత్సరాల తర్వాత గురువారం ఒకే వేదిక మీదికి వచ్చినారు. గతాన్ని నెరవేసుకుంటూ వారి సాధక, బాధకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ దేవాలయాలను సందర్శించారు .కార్యక్రమంలో వంకాయలపాటి రామకృష్ణ, అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యం, బల్లి వీరయ్య ,కాటిని పుల్లయ్య, కోన శ్రీనివాసరావు, పూర్ణచందర్ రాజు, నారపోగు ఏసోబు,బాడిస భాస్కర్ బాబు ,పందిరి రామయ్య ,మురళి ,ఖాదర్ బాబు, వెచ్చ రాంబాబు వసంతరావు ,గుడిపూడి అప్పారావు, రామ చంద్ర రావు ,బెతియ,ఉమ్మినేని నాగేంద్ర, ఎల్లంపల్లి రాజేశ్వరి ,ఎం



అనురాధ,వి సీతాఫని ,వాసిరెడ్డి కృష్ణకుమారి,కూచిపూడి ప్రసాద్, రాయపూడి పద్మావతి,బండి యాకోబు తదితరులున్నారు.



## ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

**శివనామ స్మరణతో మారుమరోగిన శివాలయాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో శ్రీరామలింగేశ్వర కళ్యాణం వైభవంగా జరిగింది. మండల వ్యాప్తంగా మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు శివపార్వతుల కల్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రామలింగేశ్వర కళ్యాణాన్ని ఆలయ కమిటీ పెద్దలు మంచాల గౌరీ శంకర్, ప్రతాపని వెంకన్న ప్రతాపని శివయ్య మరియు కమిటీ సభ్యులతో కలిసి కళ్యాణానికి ఏర్పాట్లు నిర్వహించారు. పెళ్లి పెద్దలుగా ప్రతాపం వెంకన్న గంగాధరి సోమయ్యదంపతులు, దంపతులు పీటల మీద కూర్చోగా ఆలయ పూజారి నిఖిల్ శర్మ, భరద్వాజ్ వేద మంత్రోచ్చారణ మధ్య భాజా భజంత్రీలతో కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. రామలింగేశ్వర కళ్యాణాన్ని వీక్షించటానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయం శివనామంతో మారుమ్రోగింది. కళ్యాణ వేడుకల్లో శ్రీరంగం జనార్ధన్, శ్రీనివాస్, మోహన్, గాడి పెల్లి సత్యనారాయణ, అనంతగిరి బ్రహ్మం, బోడపట్ల శంకర్, గాడి పెల్లి శ్రీనివాస్, జగన్, ఇరుకుల రమేష్, అనంతగిరి అంజి, మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉగాది సేవా స్ఫూర్తి అవార్డులు- 2025 అందజేయడం జరుగుతుందని అర్హత గల ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ, జిల్లా కో ఆర్డినేటర్ మట్టే రవీందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరు అవార్డులకు ఆహ్వానితులేనని వారు స్పష్టం చేశారు. న్యూ ఢిల్లీలో నిర్వహిస్తున్న ఉగాది పురస్కారాలకు అందరు సిద్ధం కావాలని,ప్రతిభ ఉన్నవారు మార్చి 16లోగా తమకు దరఖాస్తులను పంపించాలని సూచించారు. సంస్థ సభ్యులు ఈ కార్యక్రమానికి ముందుకు నడిపించడానికి విజయ వంతంగా తమ వంతు సహాయం, సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ప్రతిభ గల వారిని గుర్తించి, ఇంటర్నేషనల్ ఉగాది సేవ స్ఫూర్తి అవార్డ్స్ తో సత్కరించడం జరుగు తుందని తెలిపారు. ఉగాది పండుగ పర్వదినాన న్యూఢిల్లీ లోని ఈస్ట్ కైలాస్, 88ఏ ఘర్ వేదికగా పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులతో పాటు ప్రతిభావంతులు విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 6302908528, 9347569095 సెల్ నెంబర్లను సంప్రదించగలరని సూచించారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి అధికారికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట గ్రూప్ ఏజెంట్ గా విధులు నిర్వహించి కార్పొరేట్ జిఎంగా బదిలీపై వెళుతున్న కాసీపేట గ్రూప్ ఏజెంట్ రాందాస్ ను సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఏరియాలోని కాసీపేట 1 గని పై నిర్వహించిన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నేతలు రాందాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ, రాందాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి రవీందర్, కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, సీనియర్ నాయకులు బాపన్న, గని స్టోర్ క్లర్క్ రాజన్న, సీనియర్ సర్దార్ శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు సొగల కన్నయ్య, పిట్టల శివ, పైడిపల్లి శ్రీకాంత్, ఉడుత కుమార్, రాజేష్, దినేష్, శ్రీకాంత్, ప్రవీణ్, తిరుపతి, నాగరాజు లు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి

**బిజెపి నేత రఘునాథ్ వెరబెల్లి**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బిజెపి కార్యకర్తలపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నేత రఘునాథ వెరబెల్ల,బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ కు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నస్పూర్లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ వద్ద ఉన్న బీజేపీ నాయకుడు కమలాకర్ రావు పై నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ చేయిచేసుకోవడంతో ఎస్ఐ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ఆందోళన చేస్తున్న సమయంలో మంచిర్యాల ఏసీపీ, సీఐ ల సమక్షంలో కాంగ్రెస్ గూండాలు బీజేపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీలు లాక్కొని, దాడి చేయడం, రాళ్లతో దాడి చేయడం వంటి ఘటనకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్,గాజుల ముఖేష్ గౌడ్ ,పెద్దపల్లి పురుషోత్తం,పురుషోత్తం జాజు,జోగుల శ్రీదేవి,సత్రం రమేశ్,పిట్టల రవిలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-02-2025


# ప్రాణం పోయినా సరే... కాషాయ కండువా తీసేసే ప్రసక్తే లేదు

## పోలీసులతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి వాగ్వాదం



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

తన ప్రాణం పోయినా సరే కాషాయ కండువా తీసే ప్రసక్తి లేదని భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి భీష్మించుకుని కూర్చున్నారు. నిజామాబాదులో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ప్రతి బూత్ ను సందర్శించారు. ఈ క్రమంలో ముబారక్ నగర్ లోని పోలింగ్ బూత్ ని సందర్శించే సమయంలో పోలీస్ లు అక్కడికి చేరుకొని జిల్లా అధ్యక్షుడు దినేష్ పై ఉన్న కాషాయ కండువా తియ్యుమన్నారు. వెంటనే స్పందించిన దినేష్ తన ప్రాణం పోయినా కాషాయ కండువా తియ్యను అని కరాకండిగా బదులిచ్చారు. పోలీసు ఉన్నతాధికారులకు చెప్పుకున్నా సరే కాషాయ కండువా తీయడం జరగదని తేల్చి చెప్పారు. కొద్దిసేపు అక్కడ పోలీస్ వారితో వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు మేము పోలీస్ లకు అన్ని విధాలా సహకరిస్తున్నాం కానీ పోలీసులు అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. పార్టీ కండువాలు కానీ జెండాలు ఎక్కడ వాడటం లేదన్నారు. కానీ కాషాయ కండువా కప్పుకుంటే ఎందుకు అభ్యంతరం అన్నారు. దయచేసి మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అక్కడ కొద్దిసేపు పోలీస్ లతో మాటల యుద్ధం కొనసాగింది.

# పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

## కమిషనరేట్ పరిధిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం

## సిపి ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల వ్యాప్తంగా పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, గోదావరిఖని లోని సే క్రెడ్ హార్ట్ పాఠశాల, మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి, క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమీషనరేట్ పరిధిలోని ఏసీపీ లు, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది మొత్తం 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం



జరిగిందని వివరించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పటిష్ట భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు.సీపీ గారి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న సింగరేణి అధికారికి ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

సింగరేణి ఏరియాలోని కాసీపేట గ్రూప్ ఏజెంట్ గా విధులు నిర్వహించి, కార్పొరేట్ జిఎంగా బదిలీపై వెళ్తున్న కాసీపేట గ్రూప్ ఏజెంట్ రాందాస్ ను గురువారం ఏరియాలోని కాసీపేట 1గని ఆవరణంలో గని యాజమాన్యం, కార్మిక సంఘాలు, ఉద్యోగులు ఘనంగా ఆయనను సన్మానించారు. ఇక సందర్భంగా ఆయన శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ, సెప్టెంబర్, 2022 కాసీపేట గ్రూప్ ఏజెంట్ గా బాధ్యతలు చేపట్టి, జనరల్ మేనేజర్ గా పదోన్నతితో బదిలీపై వెళుతున్న రాందాస్ సేవలను కొనియాడారు. ఉత్తమ అధికారిగా అందరికి అందుబాటులో ఉంటూ, సలహాలు, సూచనలు అందజేస్తూ, కాసీపేట గనిని రక్షణ,ఉత్పత్తిలో ముందుంచారన్నారు. అనంతరం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కాసీపేట గ్రూప్ గనులలో నూతన ఎస్డిఎల్ లను తీసుకువచ్చి, ఉత్పత్తి సాధనకు ఎంతగానో కృషి చేశారన్నారు. ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ, రాందాస్ బొగ్గు గని ప్రభావిత ప్రాంతాలల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు దగ్గరయ్యారని తెలిపారు. అనంతరం జనరల్ మేనేజర్ పదోన్నతి పొందిన రాందాస్ మాట్లాడుతూ, ఈ ప్రాంత ఉద్యోగులు చాలా సౌమ్యులని,పని సకాలంలో పూర్తి చేసుకోవడంలో ముందుంటారని, వీరి నుండి అంతో నేర్చుకున్నానని తెలిపారు. అందరి సహకారంతో మరింత ముందుకు వెళుతానన్నారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సుమన్,మూర్తి, దిలీప్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్, ఏఐటియుసి నాయకులు రాజేందర్,రవి,అశోక్, రంజిత్, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, నాయకులు కన్నయ్య,టిబిజికేఎస్ నాయకులు బైరి శంకర్,చోల్లంకి శ్రీనివాస్, సిఐటియు నాయకులు దెబ్బటి తిరుపతి, ఎస్సి అసోషియేషన్ నాయకులు కృష్ణ,ఎస్టి అసోసియేషన్ నాయకులు దారవత్ తిరుపతి,బానోత్ తిరుపతి లు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గల పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, పోలింగ్ ప్రక్రియను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ తో జిల్లాలో కొనసాగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించి, నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఇందుకొరకు జిల్లాలో 60 మంది ప్రిసైడింగ్ అధికారులు, 181 మంది పోలింగ్ అధికారులు, 25 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇందులో 8 కామన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, వెలుతురు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆవశ్యకతను తెలుసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సోమలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని శ్రీ శ్రీ శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మహా శివరాత్రి ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా ప్రతి ఏటా పోచారం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసేటువంటి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గార, శ్రీ పోచారం శంభు రెడ్డి , పోచారం సురేందర్రెడ్డి.అనంతరం




కోటగిరి మండలం కారేగావ్ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి 11 వ అఖండ శివనామ సప్తహా కార్యక్రమంలో పాల్గొని శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం . ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోలీస్, మున్సిపల్ సిబ్బంది

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



అనాథ శవానికి అంత్యక్రియలు జరిపి జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం కాల్ టాక్స్ ఏరియాలో గత కొన్నేళ్లుగా ప్లాస్టిక్ కవర్లు ఏరుకుంటూ, రోడ్లపై నిద్రిస్తూ జీవనం కొనసాగించే పల్లపు రాజు అనే వ్యక్తి గురువారం బెల్లంపల్లి పట్టణంలోని రామకృష్ణ థియేటర్ ఎదురుగా రోడ్డుపై పడిపోయి ఉండడంతో అక్కడే ఉంటున్న మహిళ గమనించి,100కు డయల్ చేసింది. స్పందించిన బెల్లంపల్లి టూ టౌన్ కానిస్టేబుల్ సిహెచ్ రాజీవ్ రతన్,హెూంగార్డ్ సంపత్ లు ఘటన స్థలానికి చేరుకొని,రాజు మృతి చెందినట్లుగా నిర్ధారించి,రాజుకు సంబంధిత వ్యక్తులు ఎవరు లేకపోవడంతో మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించారు.రాజు మృతదేహానికి పోలీసులు,మున్సిపల్ సంప్రదాయబద్ధంగా అంతక్రియలు జరిపి,మానవత్వం చాటుకున్నారు.

# ఆజాద్ ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ అజాద్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. గురువారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రాజలింగు మోతె మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో చంద్రశేఖర్ ఆజాద్ ముందు వరుసలో ఉంటారన్నారు. తెల్ల దొరల గుండెల్లో రైలు పరిగెత్తించిన సాహతోపేత విప్లవ పంథా ఆజాద్ సొంతమని కొనియాడారు. దేశభక్తిని అణువణువునా నింపుకొని, నా చావు నా చేతుల్లోనే ఉందని, శత్రువుల చేతుల్లో చావనని అని శపథం చేసిన దీశాలి ఆయన అని తెలిపారు. ఆజాద్ ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు కల్లూరి క్రాంతి పాల్గొన్నారు.

# ఎస్బిఐ ప్రమాద బీమా చెక్ అందజేత




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును కార్మికుని నామిని కి అందజేశారు. గురువారం పట్టణంలోని యాపల్ గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సిఎల్ మందమర్రి బ్రాంచ్ లో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రితీష్ గుప్తా, బ్రాంచ్ మేనేజర్ టి రజనీ బుషన్ లు నామిని కి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు కార్పొరేట్ శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ లో భాగంగా ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడు నాగుల సంతోష్ సోదరి నాగుల అశ్వినికి కోటి రూపాయల బీమా చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఫీల్డ్ అధికారి టి వెంకటరమణ, బ్రాంచ్ సిబ్బంది అరుణ్, జనరల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గల పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం జిల్లాలో ఎన్నికలలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటల నుండి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30,921 మంది ఓటర్లకు గాను 20811 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 67.30 శాతం పోలింగ్ నమోదు కాగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 1664 ఉపాధ్యాయ ఓటర్లకు గాను 1527 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఓటింగ్ శాతం 91.77 గా పోలింగ్ నమోదైంది. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అయినప్పటికీ జిల్లాలో చెదురు ముదురు సంఘటనలు తప్ప జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో పోలీసులు కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్న అని బిజెపి నేతలు ఆందోళనలు చేపట్టారు. అనంతరం నస్పూర్ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు డిసిపి ఏ ప్రకాష్ ఐపిఎస్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మందమర్రి లో సైతం బిజెపి, కాంగ్రెస్ శ్రేణుల నడుమ స్వల్ప ఘర్షణ చేసుకోగా, ఇరువర్గాలను పోలీసులు శాంతింపజేశారు. కాగా మార్చి 2న ఓట్ల లెక్కింపు జరిగి, ఫలితాలు వెల్లువడనున్నాయి.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-02-2025


# లయన్ రీజియన్ మీట్ లో తొర్రూరు టీచర్స్ క్లబ్‌కి అవార్డుల పంట

**లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్**
**సేవా కార్యక్రమాల్లో రీజియన్ మీట్‌లో**
**అత్యధిక అవార్డులు**
**అందరి మన్ననలు పొంది తమకు**
**సాటి లేరని చాటి..**




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రం మహబూబాబాద్ ఆర్తి గార్డెన్స్ లో నిర్వహించిన రామ సహాయం రీజియన్ మీట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్‌కి అవార్డుల పంట పండింది. మొత్తం తొమ్మిది క్లబ్బులు ఈ రీజన్ మీట్ లో పాల్గొనగా అత్యధికంగా పదిహేడు అవార్డులు పొంది ముందు వరుసలో నిలిచినట్లు టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ గారు తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ మీట్ లో నిర్వహించిన బ్యానర్ ప్రజెంటేషన్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అందరినీ ఆలోచింపజేసే విధంగా ప్రయాగరాజ్ మరియు శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ వారు ఇచ్చిన బ్యానర్ ప్రెజెంటేషన్ శివుడు, సాధువులు, ఋషులు, మునులు, లక్ష్మీ నరసింహ స్వామి, వినాయకుడు వంటి వేషధారణ లో పాల్గొని సభికులందరినీ అలరింపజేసారు. ఇందులో క్లబ్ ప్రెసిడెంట్ చింతల సురేష్ శంకరుడి గెటప్ లో, పూర్వ అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య ఋషి వేషధారణలో ప్రేక్షకుల మన్ననలు పొంది ఔరా అనిపించి ఆకట్టుకున్నారు లక్ష్మీ నరసింహ స్వామి గెటప్ లో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎద్దు వెంకన్న, వినాయకుడి వేషధారణలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్ నటించగా మిగతా టీచర్స్ క్లబ్ సభ్యులు సాధువులుగా పాల్గొన్నారు గత ఏడు నెలలుగా టీచర్స్ క్లబ్ నిర్వహించినటువంటి వివిధ రకాల సేవా కార్యక్రమాల ద్వారా ఉత్తమ క్లబ్ అవార్డు, వివిధ సందర్భాలలో నిర్వహించిన ఆరోగ్య శిబిరాలకు ఉత్తమ మెడికల్ క్యాంప్ అవార్డు, అవసరార్థులు, అణార్థులు ఎక్కడుంటే అక్కడ టీచర్స్ క్లబ్ ఉంటుందని మొన్న ప్రకృతి ప్రళయానికి దిక్కుతోచని స్థితిలో ఉన్న పురుషోత్తమాయగూడెం వాసులకు టీచర్స్ క్లబ్ స్పందించి అంధించిన సేవలకు గాను ఫ్లడ్ రిలీఫ్ అవార్డు, వివిధ సందర్భాలలో మానవీయ కోణంలో ఎంతోమందికి బాసటగా నిలిచి భరోసా కల్పించినందుకు హ్యూమానిటీ సర్వీస్ అవార్డు, వివిధ రకాల రుగ్మతలపై అవగాహన కల్పించినందుకు అవేర్నెస్ ప్రోగ్రాం అవార్డు, క్లబ్ టీచర్స్ క్లబ్ కాబట్టి బడుగు బలహీన వర్గాలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తూ ఎన్నో పాఠశాలల్లో పిల్లలకు అవసరమైనటువంటి వస్తు సామాగ్రి కావచ్చు ప్రత్యేకంగా విద్యార్థులందరికీ కూడా పరీక్ష ప్యాడ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు,జామెంట్రీ బాక్సులు వంటివి అందజేసినందుకు గాను సర్వీస్ టు స్కూల్స్ అవార్డు, అదేవిధంగా ప్రకృతిని కాపాడుతూనే మానవాళి మనగడ సాధ్యమని సమాజంలో అందరిని అందరిని మమేకం చేస్తూ నిర్వహించి నటువంటి మొక్కలు నాటడం పెంచడం దిగ్విజయంగా చేసినందుకు ట్రీ ప్లాంటేషన్ అవార్డు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరికీ ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థు లందరికీ ఆల్ ఇన్ వన్ పంపిణీ మరియు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినందుకుగాను స్టడీ మెటీరియల్ అవార్డు, అన్ని రకాల క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ నిర్వహించిన క్లబ్ గా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ అవార్డు, డయాబెటిక్ పై అవగాహన కల్పిస్తూ డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ పూర్వాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ నిర్విఘ్నంగా నిర్విరామంగా 40 రోజులపాటు డయాబెటిక్ క్యాంపులు నిర్వహించినందుకు గాను అవేర్నెస్ టు డయాబెటిక్ అవార్డు, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నవు రామచంద్రా అనేటువంటి ఆకలితో అలమటిచ్చే అవసరార్థులకు రిలీఫ్ చైర్మన్ ఆధ్వర్యంలో తోట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అందరు రిలీఫ్ కార్యక్రమాల గాను సర్వీస్ టు అందరు రిలీఫ్ అవార్డు ఈ కార్యక్రమాలన్నీ తన భుజస్కందాలపై వేసుకొని అన్ని రకాల క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ సర్వీస్ టు స్కూల్స్ లైన్స్ మిత్రులందరికీ కోఆర్డినేట్ చేస్తూ క్లబ్బును దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నటువంటి ప్రెసిడెంట్ చింతల సురేష్ గారిని అవుట్ స్టాండింగ్ ప్రెసిడెంట్ గా, ప్రధాన కార్యదర్శిని వెలిదే సురేష్ కుమార్ ని అవుట్ స్టాండింగ్ సెక్రటరీగా, కోశాధికారి ఎద్దు వెంకన్న నీ అవుట్ స్టాండింగ్ ట్రెజరర్ గా, రీజియన్ లోనే అత్యధిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవలంది స్తున్నందుకు గాను టీచర్స్ క్లబ్ ని ఉత్తమ క్లబ్ గా అవార్డులతో అదే విధంగా మానవసేవయే మాధవసేవ అని నమ్ముతూ ఆపదలో ఉన్న వారిని రక్షించడమే ధ్యేయంగా వృత్తి టీచర్ అయి నప్పటికీ ప్రవృత్తి సేవే పరమాధిగా పనిచేస్తున్న పూర్వ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య పాఠశాల నుండి వస్తుంటే యాక్సిడెంట్లో తల పగిలి రోడ్డుపై రక్తం పారుతున్న, వందల మంది ఉన్నప్పటికీ, చూస్తూ ఉండలేక సామాజిక స్పృహతో, ధైర్యంతో ముందుకెళ్లి ఒక నిండు ప్రాణాన్ని రక్షించినందుకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ పూర్వ అధ్యక్షులు రాయపెల్లి యాకయ్య గారిని ఉత్తమ సేవకుడి అవార్డుతో అదే విధంగాటీచర్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటూ అన్ని రకాల కార్యక్రమాల్లో పాల్గొన్నందుకుగాను తోట రమేష్ గారిని కమిటెడ్ లయన్ గా గుర్తించి అవార్డుతో సత్కరించడం జరిగింది ఈ విధంగా క్లబ్బు వివిధ రంగాలలో సేవలు అందించినందుకు గాను మొత్తం పదిహేడు అవార్డులతో రీజియన్ లోనే ప్రథమ స్థానం లో నిలిచినందున రీజియన్ చైర్మన్ రామ సహాయం వెంకట్ రెడ్డి గారి చేతుల మీదుగా అవార్డులన్నీ అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ గారు , కోశాధికారి ఎద్దు వెంకన్న మరియు పూర్వ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, ఇల్లెందుల శ్రీనివాస్, రామయ్య మరియు సభ్యులందరి సహకారంతో పూర్వ గవర్నర్లు పూర్వ గవర్నర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి గారు లక్ష్మీ నరసింహారావు గారు మరియు పూర్వ రీజియన్ చైర్మన్ శారద మేడం, వెంకన్న గారు , జోన్ చైర్మన్ రేగూరి శ్రీదేవి గార్ల సూచనలు సలహాలు సహకారాలతో ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించామని రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇదే స్ఫూర్తిని అందరు కూడా కనబరచాలని మా యొక్క సేవలను గుర్తించి అవార్డ్స్ ఇచ్చినందుకుగాను రీజియన్ చైర్మన్ రామసహాయం వెంకటరెడ్డి దంపతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## పులిచెరువులో వ్యక్తి ప్రమాదవశాత్తు పడి మృతి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని పులిచెరువులో ప్రమాద వశాత్తు మంగలి రమేష్(35) అనే వ్యక్తి మృతి చెందాడు.రమేష్ చెరువులో గేదెలను కడగడానికి వెల్లి నీట మునిగి మృతి చెందినట్టు ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.మృతుడు రమేష్ ది బోధన్ మండలం సాలూర గ్రామం రమేష్ ఎడపల్లి లో గేదెలు మేపుతూ జీవనం గడుపుతున్నాడు.మృతుడు తండ్రి లక్ష్మణ్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

## నా రెడ్డి మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సదాశివనగర్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటిపల్లి జైపాల్ రెడ్డి,కాట్మడి సంతోష్ పాటిల్,కోతిలింగారెడ్డి, ఆకిటి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలంపెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన రమొల్ల బాబు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుటెంట్ హౌస్ స్వామి, వారి కుటుంబానికి 3 వేలరూపాయలఆర్థిక సాయం అందజేశారు. వారికి కావలసిన పిల్లల చదువులకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్ల శ్రీనివాస్, పుట్ట బాల్ రాజ్, పిల్లిసంతోష్, ఇటిక్యాల వెంకటేశ్వర్ రెడ్డి, నట్ట లింగం, తదితరులు పాల్గొన్నారు.

## షాక్! సైంటిస్ట్ డాక్టర్ పైడి ఎల్లారెడ్డి సిద్ధాపూర్ వాటర్ ప్లాంట్‌లో ప్రత్యక్షం!

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

వర్ని మండలం లోని సిద్ధాపూర్ గ్రామంలో నిన్నటివరకు మామూలుగా ఉన్న సిద్ధాపూర్ వాటర్ ప్లాంట్ ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారు హఠాత్తుగా అక్కడ ప్రత్యక్షమయ్యారు! అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన స్వయంగా ప్లాంట్‌లోకి వెళ్లి నీటిని పరిశీలించారు. అంతేకాదు, అక్కడి నీటిని తాగి మరీ దాని నాణ్యతను, నిర్వహణను కొనియాడారు. అందరికీ ఆరోగ్యం.. అదే నా లక్ష్యం!"ఇంత స్వచ్ఛమైన నీరు అతి తక్కువ ధరకే లభిస్తుండడం నిజంగా అభినందించదగ్గ విషయం. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అని డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారు అక్కడున్న ప్రజలకు సూచించారు. ఆయన మాటలు అక్కడివారిలో నమ్మకాన్ని, ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ అధ్యక్షుడు బామన్ అజయ్, గ్రామ లాభానా ఉపాధ్యక్షుడు సూరత్రామ్, మంజ ఆదిత్య, బామన్ గిరిష్మా, తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**100% పోలింగ్ నమోదు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టీచర్ ఎమ్మెల్సీ ఓట్లు ఉదయం 8 గంటలకి ప్రారంభమయ్యాయి,పోలింగ్ బూత్ నెంబర్ 100 లో34 మంది ఓటర్లు ఉండగా, సాయంత్రం నాలుగు గంటల లోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 16 మంది పురుష ఓటర్లు,18 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 100% మండల కేంద్రంలో పోలింగ్ విజయవంతంగా ముగిసిందని పోలింగ్ అధికారులు తెలిపారు. ఉదయం నుంచే పలు ప్రాంతాల నుంచి ఓటర్లు ఆసక్తిగా ఓటింగ్ లో పాల్గొన్నారు.మండల ప్రత్యేక అధికారి,కడారి విజయభాస్కర్ రెడ్డి,తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎస్సై కడగండ్ల మధుబాబు, ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేశారు,పోలింగ్ కేంద్రం వద్ద ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.

## పాఠశాలలో టీవీ, ఫర్నిచర్ ధ్వంసం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం చింతల్ పేట్ తాండ ప్రాథమిక పాఠశాలలో బుధవారం దుండగులు బుక్స్ ,టీవీ, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. బీరువా పగలగొట్టి దొంగతనానికి యత్నించి ఉంటారని తండావాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలను కూడా చిందరవందరగా పడేశారు.

## గాంధారి లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న బూత్ లో ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.తమ ఓటు తో విద్యావంతులైన ఎన్నుకునే అవకాశం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్.టి.ఐ దుప్ సింగ్, కస్తూరిభా హెడ్ మాస్టర్ శిల్ప,గాంధారి మండలంలోని ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జోరుగా విద్యుత్ చౌర్యం పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



అధికారుల నిర్లక్ష్యం అవినీతి మూలంగా గత కొంతకాలంగా స్మశాన వాటికకు ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ నుండి అక్రమంగా విద్యుత్తు వాడుకుంటున్న క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా స్మశాన వాటిక కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్ నుండి గత కొన్ని రోజులుగా క్రషర్ యజమాని విద్యుత్తును వినియోగించుకుంటున్నప్పటికీ కూడా అధికారులు గుర్తించడంలో విఫలమయ్యారని ప్రజలు తెలిపారు. ప్రతినెల విద్యుత్ బిల్లు తనిఖీల కోసం వెళుతున్న సంబంధిత ట్రాన్స్కో లైన్మెన్ తో పాటు సిబ్బంది తమకేమీ పట్టనట్లు వివరిస్తూ ప్రభుత్వ ఆదాయం పోతుందనీ పలువురు తెలిపారు. గ్రామ ప్రాంతాల్లో స్మశానవాటికలను ప్రభుత్వం ఏర్పాటు చేసి మృతుల కుటుంబీకులు స్నానాలు చేయడానికి వీలుగా విద్యుత్తు లైను ఏర్పాటుచేసిన అది కొంతమంది అక్రమార్కులకు అనుగుణంగా మారిందని తెలిపారు. ఇప్పటికే కొంతకాలంగా యజమాని అక్రమంగా వాడుకుంటున్న విద్యుత్ చౌర్యంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒక పేదవాడు తమ అవసరాల కోసం విద్యుత్తును వాడుకుంటే కావాలనే అధికారులు అతనిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నప్పటికీ నేటి వరకు క్రషర్ యజమానిపై ఎందుకు విద్యుత్ చౌర్యం కేసు నమోదు కలేదో అర్థం కావడం లేదని పలువూరు తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మండలం పరిధిలోని తాటిపాములలోని బిక్కేరు వాగు నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని పోలీసులకు అప్పగించిన రెవెన్యూ సిబ్బంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన అని చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండలంలో ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఉపాధ్యాయులు తమరి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఓటు వేయడం మన హక్కు మంచి నాయకుడిని ఎన్నుకోవడం మన బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్,వినోద్,స్వామి,రమేష్,అశోక్,రవి, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-02-2025)m_times of varha main (13-2).qxd 2/28/2025 5:39 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-02-2025


# సహాయక బృందాల సమన్వయంలో సర్కార్ విఫలం

(మొదటి పేజీ తరువాయి)..

చూద్దామని, అవసరమైన సూచనలు ప్రభుత్వానికి చేద్దామని మేము ఇక్కడికి వచ్చాము. మాతో వచ్చిన నాయకులను లోపలికి అనుమతించలేదని అన్నారు. అయినా మేము సహకరించామని, తొలుత 8 నుంచి 10 మందికి లోపలికి వెళ్లేందుకు అనుమతిస్తామని అన్నారు. ఆ తర్వాత అయిదు ఆరుగురు అన్నారు. ఆ తర్వాత ఒక్కరే పోవాలని అడ్డుకున్నారు. లోపలికి పోకుండా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని, మేము బాధిత కుటుంబ సభ్యులను కలుద్దామని అనుకుంటే వాళ్లను కూడా కలవనీయకుండా చేశారని అన్నారు. వాళ్ల కుటుంబ సభ్యులను ఇక్కడి నుండి పంపించేసి దాచిపెట్టిన పరిస్థితి ఉందని, ఈ ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ అంటే ఎందుకింత భయమని అన్నారు. టన్నెల్‌లో చిక్కుకొని ఇప్పటికి ఆరు రోజులైంది. వారి గురించి తెలుసుకునేందుకు సిటి ఎన్‌డిఆర్ఎఫ్ టీంతో మాట్లాడాను. వారి సేవలు అభినందనీయం. చివరి పాయింట్ వరకు వెళ్లినట్లు చెప్పారు. చివరి పది మీటర్స్‌లో కేవలం 1.2 మీటర్లు మాత్రమ స్పేస్ ఉందన్నారు. కానీ అక్కడ ఆక్సీజన్ సరిగ్గా లేదని అన్నారు. అక్కడి పరిస్థితులు చూస్తే గత 5, 6 రోజుల నుంచి వివిధ బృందాల మధ్య ప్రభుత్వం సమన్వయం లోపం ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. ఎవరు ఏం పని చేయాలనే లోపం ఉందని, వారికి ఒక స్పష్టమైన డైరెక్షన్ లేదని అన్నారు. ఆరు రోజుల వరకు డైరెక్షన్ ఇయ్యకుండా ప్రభుత్వం ఉండడం సిగ్గు చేటని, ఇన్ని రోజుల వరకు డైరెక్షన్ ఇయ్యకపోతే లోపల ఉన్న వాళ్ల ప్రాణాలు ఏమైపోతాయని, అసలు ఏ రకంగా ముందుకు పోవాలని నిర్ణయం తీసుకోవడానికి ఆరు రోజులు పడుతుందా అని ప్రశ్నించారు. ఇదేమన్నా టూరిస్ట్ ప్లేసా..?మంత్రులు పొద్దున్నే వచ్చి, సాయంత్రం పోతున్నారని అన్నారు. హెలికాప్టర్ వేసుకుని ఆ ఎలక్షన్ ప్రచారాని పోతున్నారని, ముఖ్యమంత్రి ఇంత వరకు రాలేదని, డైరెక్షన్ లేదు, ఓ మంత్రి రోజు సాయంత్రం వస్తుండని విమర్శించారు. ఇంతకంటే ముఖ్యమైన పని ఏముంటదా అని ప్రశ్నించారు. గంటల్లో మరమ్మత్తు చేయగలిగే కన్వేయర్ బెల్ట్‌కు ఇన్ని రోజులు తీసుకోవడం ఎక్కడా చూడలేదన్నారు. ప్రమాదంలో ధ్వంసమైన టీఎన్ఎంను కత్తిరించేందుకు అనుమతికి ఐదు రోజులు తీసుకోవడం ఎంటన్నారు. దీని వల్ల లోపల ఉండే వాళ్ల ప్రాణాలు ఏం కావాలి అని నిలదీశారు. తొందరగా నిర్ణయం తీసుకుని ఫాస్ట్‌గా డీ వాటరింగ్ చేసి లోపలున్న బాధితులను రక్షించాలన్నారు. లోపల చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా అని నిలదీశారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని మంత్రి చెబుతున్నారు. ఇక్కడ వాస్తవాలు వేరుగా ఉన్నాయని అన్నారు. బాధితులను కాపాడాలని మేము కోకుంటే వాళ్లేమో రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ నిర్లక్షం వల్ల టన్నెల్ ప్రమాదమని చెప్పడానికి సిగ్గుండాలని అన్నారు. పని ప్రారంభించేటప్పుడు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చిందా.. ఇస్తే రిపోర్ట్ బయట పెట్టండి. లేదు నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ పర్మిషన్ ఉంటే రిపోర్ట్ బయట పెట్టండన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుకు రూ. 3300 కోట్ల పని జరుగుతే మా తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 3900 కోట్ల పని జరిగిందన్నారు. కరోనా వచ్చిన అధిక పని చేశామన్నారు. సీపేజ్ వాటర్ పది వేల లీటర్లు వచ్చిన అన్ని జాగ్రత్తలు తీసుకుని పని చేశామన్నారు. వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ఆరు రోజులు సమయాన్ని వృధా చేశారన్నారు. రాష్ట్రం కోసం ప్రాజెక్టు కడుతున్న వాళ్ల ప్రాణాలను కాపాడడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ 15 నెలల పాలనలో నాలుగు ప్రాజెక్టులు కూలిపోయాయన్నారు. ఇప్పటికే శ్రీశైలం మొత్తం ఖాళీ అయ్యిందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ప్రాజెక్టు నీళ్లే ప్రధానమన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీళ్లు ఖాళీ అవుతుంటే ప్రభుత్వం నిద్రపోతుందా అన్నారు. శ్రీశైలం నుంచి ముచ్చుమరి, పోతిరెడ్డిపాడు నీళ్లు తరలిస్తున్న ఆపే బాధ్యత ప్రభుత్వానికి లేదా అన్నారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో దాదాపు పది లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు

## మేము ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)..

చెలరేగినప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రాజెక్టు సందర్శనకు వెళితే అరెస్టు చేయలేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక న్యాయం.. బీఆర్ఎస్‌కు మరో న్యాయం ఉండదని ఈ సందర్భంగా తెలుసుకోవాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్టులో ఏడుగురు కార్మికులు చనిపోతే నోరెత్తని హరీశ్‌రావు ఇప్పుడు గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఆశలు వదులుకున్నట్టేనా.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల ప్రాణాలపై అధికారులు ఆశలు వదులుకున్నట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగి ఆరు రోజులు కావడంతో వారు సజీవంగా ఉన్నారా ? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సొరంగంలో భారీ ఎత్తున మట్టి కూలడం, నీరు, బురద చేరడంతో ప్రాణాలతో ఉండే అవకాశం తక్కువని భావిస్తున్నారు. వారంతా బురదలోనే టన్నెల్ బోరింగ్ మెషీన్ టీబీఎం చుట్టూ కూరుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఒకవేళ ప్రమాదంలో గాయపడినా నీళ్లు, ఆహారం లేకుండా జీవించడం కష్టమని అంటున్నారు.

టన్నెల్ బోరింగ్ మిషన్ కటింగ్ : కార్మికులను కాపాడేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్ అడ్డంకిగా మారడంతో దాన్ని కట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. పనుల్లోనూ మరింత వేగం పెంచారు. గురువారం నుంచి కటింగ్ పనులు ప్రారంభిస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు మిషన్ భారీగా దెబ్బతింది. ఆ తర్వాత ఒత్తిడితో దాని వ్యర్థాలు ముందుకు తోసుకొచ్చాయి. దాన్ని దాటి వెళ్తేగానీ కార్మికులను కాపాడే ప్రయత్నాలు ఫలించవు. అయితే ప్రమాదం జరిగిన మూడో రోజునే వాటిని తొలగించేందుకు కట్టర్లు, జనరేటర్లు తీసుకెళ్లారు. అయితే కట్ చేసేందుకు జయప్రకాశ్ అసోసియేట్స్ యాజమాన్యం ఒప్పుకోలేదు. భారీ ఖర్చుతో కూడుకోవడం, టీబీఎంను కట్ చేస్తే తిరిగి పనులు ప్రారం భించడం కష్టమవుతుందని భావించారు.

## పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

**కేపిహెచ్‌బిలో స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కె పిహెచ్ బి డివిజన్ 9వ ఫేజ్ గ్రౌండ్ లో తెలంగాణ జాగృతి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో పట్టు సాధించాలని క్రీడా పోటీల ద్వారా పిల్లల్లో పోటీ తత్వం పెరిగి లక్ష్యం వైపు పరిగెడతారు అని అంతేకాకుండా యువత చెడు వ్యసనాలు గురికాకుండా క్రీడలతో తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్,గోపి,నారాయణరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్‌ని కలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం పాండురంగ నగర్, మోతి నగర్ కు సంబంధించిన నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంలో కమిటీ సభ్యులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కి, గురువారం తన జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోపి శెట్టి రాఘవేందర్, సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబర్స్ రామకృష్ణారావు, బుచ్చయ్య, నరసింహులు, జనార్ధన్, మల్లికార్జున్ రెడ్డి , నాగేశ్వరరావు, అనుపమ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుడు, ఓయు జెఏసీ ఛైర్మన్ దరువు అంజన్నకు మాతృ వియోగం

**దరువు అంజన్న ను పరామర్శించి సంతాపం తెలియజేసిన టి యు దబ్ల్యూ జె ( ఐ జె యు ) అధ్యక్షుడు విరాహాత్ అలి...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ఉద్యమ కారుడు, ఓయుజెఏసీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలితమ్మ పరమ పదించడంతో టియుడబ్ల్యూజె (ఐజెయు) అధ్యక్షుడు విరాహత్ అలి దరువు అంజన్న ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజన్నతో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని ,1990 దశకంలో సమాజం కోసం,తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రవాల గురించి గుర్తు చేసుకున్నారు, లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించిన వీరాహత్ అలి,ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ( ఐ జె యు ) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, దయాకర్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, అంజన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ

# ఎన్నికల్లో బీసీదా..? ఓసీదా విజయం.?

- ప్రశాంతంగా రసవత్తరంగా ముగిసిన ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు..
- అభ్యర్థులందరూ ఒకే నినాదంతో ముమ్మరంగా ప్రచారం
- పగటిపూట ప్రచారం రాత్రిపూట భేరసారాలు
- వివేకవంతులైన ఉపాధ్యాయుల ఓటు మద్యం తోపాటు రూ.2వేల నుండి రూ.5వేలు చెల్లింపులన్ని ఆన్ లైన్ పేమెంట్ లే కవర్ల పంపిణీ?
- మొదటి ప్రాధాన్యత ఓటు.. రెండవ ప్రాధాన్యత ఓటు వేయటంలో తికమక పడిన మేధావులు
- గెలుపు పై ధీమా యూటీఎఫ్ అభ్యర్థి ఆలుగుపల్లి నర్సిరెడ్డి, బీసీ నినాదంతో గెలుపే నాది అంటున్న పూల రవీందర్
- బిజెపి చారిస్మాతో నాదే గెలుపు నాదే అంటున్న సర్వోత్తమ రెడ్డిలు?
- నాయకుల బీసీ నినాదం సమాజానికి దిక్సూచి అవుతున్నదా ఆటకెక్కనున్నదా



అలుగుబెల్లి నర్సిరెడ్డి



అభ్యర్థి పూల రవీందర్



సర్వోత్తమ్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజ భాయ్

నల్లగొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా రసవత్తంగా ముగిసాయి. రికార్డ్ స్థాయిలో వివేకవంతులైన ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో భవిష్యత్తు రాజకీయాల్లో బీసీల అదే అన్న నినాదాలతో ఊదలగొట్టిన బీసీ నేతలు ఓసీ అభ్యర్థుల డబ్బు, మందు పంపిణీ ముందు ఓటమిపాలైందని బిసి సిఫాలోజిస్టు అభిప్రాయపడుతున్నారు. వివేకవంతులైన బీసీ టీచర్స్ పట్టభద్రులు ఓసి వర్గాలకు చెందిన అభ్యర్థులు చెల్లించిన చెల్లింపులకు జై కొట్టినట్లు ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. రాష్ట్రంలో శాసనమండలి పునరుద్ధరణ తర్వాత 2007లో జరిగిన మండల ఎన్నికల్లో టీచర్స్ ఎమ్మెల్సీగా ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య,2013 లో పి ఆర్ టి యు అభ్యర్థి పూల రవీందర్, 2019లో జరిగిన ఎన్నికల్లో యుటిఎఫ్ వామ పక్షాల అభ్యర్థి అలుగుపల్లి నర్సిరెడ్డి విజయం సాధించారు.

ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో పిఆర్టియు శ్రీపాల్ రెడ్డి, బీసీ సంఘాల అభ్యర్థి పూల రవీందర్, బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి, యుటిఎఫ్ అభ్యర్థి నాలుగు పల్లి నర్సిరెడ్డిలతో పాటు పదుల సంఖ్యలో అభ్యర్థులు బరిలో ఉన్నారు. గత కొన్ని రోజులుగా నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పరిధిలో పోటా పోటీగా జరిగిన విస్తృత ప్రచారంలో, ముమ్మరంగా రోజంతా ప్రచార సభలు, సమావేశాలు రాత్రిపూట విందులు డబ్బు పంపిణీలతో స్వతంత్ర అభ్యర్థితో పాటు యూటీఎఫ్ పిఆర్‌టియు, టిపిఆర్‌టియు సంఘాలు హెూరా హెూరీగా ప్రచారం మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాల్లో నిర్వహించాయి. బిజెపి నేరుగా నిలిపిన అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి గెలుపు కోసం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించగా వామపక్షాల నాయకులు వాపక్షాల భావాలున్న ఉపాధ్యాయ సంఘాలు అలుగుపల్లి నర్సిరెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేశారు. బరిలో ఉన్న అభ్యర్థు లందరూ ఒకే నినాదంతో ప్రచారం చేయటం ఘమనార్ధం. నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ పట్టభద్రుల 12 జిల్లాల పరిధిలో సుమారు 257 97 టీచర్స్ పట్టబద్రుల ఓట్లు కలిగి ఉన్నాయి. ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, యుటిఎఫ్, పిఆర్టియు, మొదలగు సంఘాలు తమతమ అభ్యర్థులను బరిలో దింపిన విషయం తెలిసిందే..

వరిలో ఉన్న అభ్యర్థులు వారి విజయం కోసం చెమటోడ్చి కష్టపడ్డారు. ఖమ్మంలో జరిగిన పోలింగ్ లో యూటీఎఫ్ పట్టు సాధించబోతున్నదని, వరంగల్లో భారతీయ జనతా పార్టీతో పాటు అన్ని సంఘాల నాయకులు ఓట్లను చీల్చుకొనున్నారు, అదేవిధంగా నల్గొండ జిల్లా లో కలిగిఉన్న ఓట్లు బలంగా ఉన్నప్పటికీ ఆ సంఘంలో ఏర్పడిన చీలికలతో పట్టు చీలిపోయే అవకాశం మెండుగా కనిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాల జేఏసీ, మోడల్ స్కూల్స్, పాఠశాలల పట్టభద్రుల టీచర్స్, వివిధ అనుబంధ సంఘాల టీచర్స్ ల ఓట్లు ఏ అభ్యర్థికి వారు ఓట్లు వేసి మద్దతు పలుకుతారో వేచి చూడాల్సిందే. ముఖ్యంగా ఖమ్మంలో యుటిఎఫ్ బలంగా ఉండటంతో ఓట్లు చీలే ఆస్కారం లేదని ఆ సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక టీచర్స్ పట్టభద్రులు వివేకవంతులైనప్పటికీ మొదటి ప్రాధాన్యత, రెండవ ప్రాధాన్యత ఓట్లు వేయటంలో తికమక బడినట్లు పలువురు భావిస్తున్నారు ఏది ఏమైనా మార్చి3 న వేలవడే ఫలితాలలో ముఖ్యంగా యుటిఎఫ్ అభ్యర్థి, బీసీ సంఘాల మద్దతు తో బరిలో ఉన్న పూల రవీందర్, బిజెపి అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి, పిఆర్టియుటిఎస్ అభ్యర్థి పింగళి జైపాల్ రెడ్డి నా మధ్య పరిశీలకు అంచనా. విద్యాసంస్థల అధినేత స్వతంత్ర అభివృద్ధి సుందర రాజు యాదవ్ అంతగా ప్రదర్శన చూపు లేదని అభిప్రాయపడుతున్నారు. ప్రధాన పోటీ పూల రవీందర్, సర్వోత్తమ రెడ్డి, అలుగుపల్లి నర్సిరెడ్డి ల మధ్య ఉంటుందని, ఎవరు విజయం సాధించిన కేవలం 500.. వెయ్యి ఓట్ల తేడాతో గెలుపు సాధించ నున్నారని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. టీచర్స్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వన్ సైడ్ గా జరగలేదని.ప్రధానంగా బిజెపి,యుటిఎఫ్ అభ్యర్థుల మధ్య ఉంటుంది . వివేకవంతులైన ఉపాధ్యాయుల పట్ట బద్రులు ఓట్లు ఎలా వేశారు, సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు ఎలా వేస్థారో అన్న విషయం స్పష్టం కానున్నది.

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు..

(మొదటి పేజీ తరువాయి)..

పెద్ద సంస్థలు తెలంగాణకు రావడం, గతం సంవత్సరం చేసుకున్న ఒప్పందాల మేరకు కొత్త సౌకర్యాల ప్రారంభం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయని తెలిపారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదాలను పరిష్కరించండి : వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న ఎమ్మార్ ప్రాపర్టీస్ వివాదాలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంస్థ ప్రతినిధులు సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి గత కొన్నేండ్లుగా తాము ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలను వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికి చెందిన తమ కంపెనీ 2021లో హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హౌటల్, గోల్ఫ్‌కోర్స్, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టిందని తెలిపారు. ఏపీఐఐసీతో చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని వివరించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సంస్థకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారధ్యంలో ఐదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, చార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సీఎస్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. న్యాయ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, ముఖ్యమంత్రి ఆమోదించారు. ఈ సమావేశంలో ఎమ్మార్ వ్యవస్థాపకులు మహమ్మద్ అలబ్బర్, భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎంఆర్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ఆరోగ్య భద్రత విషయంలో రాందేవ్ రావు హాస్పిటల్ ముందడుగు..

**ఉచిత డెర్మాటలజీ ఈఎన్‌టీ క్యాంప్..ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంట వరకు..**

**హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు ఓ ప్రకటన లో తెలిపారు. వచ్చే నెల 2 వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు క్యాంప్ జరుగుతుంద న్నారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్యలు ఏ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారికు సిటి స్కాన్ రూ. 1000, ఎంఆర్ఐ రూ.2000 లకే చేస్తామన్నారు. అదేవి ధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్టు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్షలు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్యవేక్షిస్థారన్నారు. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేశారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు..